# PRAXIS

*A Monthly Newsletter*

**Volume#5** **Issue# 1** **JANUARY 2026**

**College Vision: To render Value Based Education to students and promote them to greater heights**

***Chief Editor:***

**Dr. K. Prabhakar Reddy,** ***Principal***

***Associate Editor:***

**S. Pavani,** ***Lecturer in Physics***

***Editorial Team:***

***Dr. B. Thriveni, Lecturer in English***

**Dr. S. Shamiulla,** ***Lecturer in Telugu***

**Dr. S. Chittemma,** ***Lecturer in Economics***

**A. KiranKumar,** ***Lecturer in Library Science***

**Dr. B. Gopal Naik,** ***Lecturer in Political Science***

**M. Bhuvaneswari,** ***CRT in History***

**S. Omsekhar** (III BA) U. Rajesh (III B.Com)

S . Alekhya ( II BA) M. Aswini(II B .Sc.,)

# Table of Contents

## College Activities

| S. No. | Date | Name of the Activity | Page No. |
|---|---|---|---|
| 1 | | STAFF ACHIEVEMENTS | 01 |
| 2 | 03-01-26 | SAVITHRI BHAI PHULE JAYANTHI | 02 |
| 3 | 06-01-26 | Dr. B. R. Ambedhkar Death Anniversary | 03 |
| 4 | 09-01-26 | AWARENESS PROGRAMME | 04 |
| 5 | 11-01-26 | BLOOD DONATION | 05 |
| 6 | 12-01-26 | INDIAN ARMY DAY | 06 |
| 7 | 24-01-26 | GOLDEN GURU'S PROGRAMME | 07 |
| 8 | 25-01-26 | NATIONAL VOTER'S DAY | 08 |
| 9 | | NSS ACTIVITIES<br>I. Clean & Green<br>II. Swarnandhra swachchandhra | 09 |
| 10 | 26-01-26 | REPUBLIC DAY | 10 |
| 11 | | STUDENT ACHIEVEMENTS | 11 |
| 12 | | Upcoming events for the Month of FEBRUARY 2026 | 12 |
| 13 | | NEWS PAPER CLIPPINGS | 13-20 |



## PRINCIPAL'S MESSAGE

**K. H. Government Degree College, Dharmavaram, since its establishment in1982, has been catering the needs of the students who hail from predominantly rural and poor socio-economic background by disseminating value – based education and by honing their skills through various curricular, co-curricular, and extra - curricular activities.**

**The College is accredited with B+ Grade with 2.57 CGPA for the period of 5 years starting from 16-01-2025. The GRT Jewellers conducted a programme honouring the Teaching faculty of the College. The college conducted Republic Day Celebrations in the college ground.**

**The Department of Physical Education has The NSS unit of the college conducted Swarnaandhra Swachchandhra, National Voter's day Awareness Programmes. The NCC unit of the college encouraged the cadets for blood donation and a rally on Army Day. WEC cell conducted a meeting on Child Marriages.**

# STAFF ACHIEVEMENTS

## Jan, 2026

Faculty Development Programme on

**QT-06 Quantum Communication**

January 05 - January 31, 2026

Facilitated by

TATA CONSULTANCY SERVICES | MINISTRY OF ELECTRONICS AND INFORMATION TECHNOLOGY | IBM

## Certificate of Completion

This is to certify that Ms. S Pavani of KH GOVERNMENT DEGREE COLLEGE has successfully completed the 40 hours (3-Credits equivalent) Faculty Development Programme / Short Term Course, jointly organized by Electronics and ICT Academy, MNIT Jaipur and AP State Council for Higher Education (APSCHE). Her / His performance was Good. This programme is funded by the Ministry of Electronics and Information Technology (MeitY) and endorsed by AICTE / NQM / UGC. This certificate will be recognized for API Score under Career Advancement Scheme (CAS).

| Ghanshyam Singh | Rajendra Mitharwal | Vineet Sahula | Anil Prabhakar | K. Madhu Murthy |
|---|---|---|---|---|
| Coordinator | Coordinator | CI, E&ICT Academy | Professor, IIT Madras | Chairman, APSCHE |

*MNITJ/APSCHE/QCOMM/43095/2026*

# SAVITHRI BHAI PHULE JAYANTHI

## 03 Jan, 2026

The programme was organized by Dr. B. Gopal Naik, Lecturer in Political Science. The event commenced with the offering of floral tributes to the portrait of Smt. Savitribai Phule, followed by an introductory speech highlighting the purpose of the programme and the relevance of her ideals in the present-day society. The Chief Guest, Dr. K. Prabhakar Reddy, Principal of the college, delivered an inspiring address on the significance of Savitribai Phule's contribution to education and social equality. He emphasized her role as a pioneer of women's education in India and her lifelong struggle against social evils such as caste discrimination and gender inequality. He encouraged students to draw inspiration from her life and work towards building an inclusive and progressive society. The programme was attended by esteemed faculty members including Dr. S. Cittemma, Vice Principal, and Ms. S. Pavani, Lecturer in Physics, along with other teaching and non-teaching staff members. Their presence added dignity and support to the event. students actively participated in the programme and listened attentively to the speeches.

The celebration created awareness among students about the importance of education, especially for women, and the need for social responsibility. The programme concluded with a vote of thanks, expressing gratitude to the Principal, faculty members, and students for their cooperation and active participation. The event was a meaningful tribute to Smt. Savitribai Phule and her enduring legacy.




**Dr. S. Chittemma addressing the gathering on the eve. The chair is shared by Dr. K. Prabhakar Reddy, Principal, Dr. B. Gopal Naik, NSS Coordinator and Smt S. Pavani, IQAC Coordinator.**

## Dr. B. R. AMBEDHKAR DEATH ANNIVERSARY
## 06 Jan, 2026

The Department of Political Science conducted the 69th Mahaparinirvan Divas of Dr. B. R. Ambedkar on 6th December, 2025 to commemorate the Death Anniversary of the chief architect of the Indian Constitution, an eminent Social reformer, jurist, economist, and champion of social justice. The event was organized by Dr. B. Gopal Naik, Incharge of the Department of Political Science, and held under the overall Supervision of the Principal, Dr. K. Prabhakar Reddy. The principal addressed the gathering and highlighted Dr. B.R. Ambedkar's invaluable contributions to the eradication of social discrimination, the upliftment of marginalized communities, and the establishment of Constitutional Democracy in India. He emphasized the importance of continuing Ambedkar's mission of Liberty, Equality, Fraternity, and Justice in today's socio-political context.

The programme began with floral tributes to Dr. B. R. Ambedkar, followed by a brief introduction on the significance of Mahaparinirvan Divas. Dr. B. Gopal Naik delivered an insightful message on Ambedkar's dedication to Education, Constitutional morality, and the empowerment of oppressed classes. He encouraged students to draw inspiration from Ambedkar's commitment to hard work, critical thinking, and human dignity. They spoke on various aspects of Dr. Ambedkar's life, such as his role in framing the Constitution, his fight for social equality, and his efforts in promoting education as a tool for social transformation. A total of 42 students attended the programme and participated in discussions on Ambedkar's philosophies. They shared reflections on how his ideas remain relevant for building a just and harmonious society.

The event concluded with a vote of thanks, reaffirming the collective commitment of the department and students to uphold the values promoted by Bharatharathna Dr. Babasaheb Ambedkar.







Dr. K. Prabhakar Reddy, Principal of the College Addressing the students

# AWARENESS PROGRAMME ON CHILD MARRIAGES

## 09 Jan, 2026



*Women Empowerment Cell of the College conducted an Awareness programme on Child Marriages in collaboration with II Town Police station. The stage is shared by Dr. K. Prabhakar Reddy, Principal of the College*,

The Prohibition of Child Marriage Act (PCMA), 2006, enacted by the Parliament of India, replaced the earlier Child Marriage Restraint Act of 1929. It came into force on November 1, 2007, with the primary objective of prohibiting the solemnisation of child marriages rather than merely restraining them

The Prohibition of Child Marriage (Amendment) Bill, 2025, introduced in the Lok Sabha on July 7, 2025, proposes significant changes to the existing law. Key provisions include defining a child as any person under 21 for both genders, making betrothals illegal, mandating strict reporting requirements for suspected child marriages, and introducing enhanced and graded punishments, including higher penalties if the child is under 14. The bill also proposes establishing Special Courts for faster trials, creating a central reporting portal, appointing support persons for victims, and providing for interim compensation; its provisions would override conflicting personal laws or customs.

A total of 32 students attending the programme.

# BLOOD DONATION PROGRAMME
## 11 Jan, 2026





Commemorating Swami Vivekananda's **162nd birth anniversary.** The 2025 celebrations, under the theme "Youth for a Sustainable Future: Shaping the Nation with Resilience and Responsibility," focused on climate change, innovation, and societal development.




To involve youth in various activities and to **promote spirit of service and volunteerism**. The NSS Unit of the college participated in the blood donation programme at Government Hospital, Dharmavaram. S. Pavani, IQAC Coordinator and B. Anand, Physical Director accompanied the students.

# INDIAN ARMY DAY

## 12 Jan, 2026






Objective :

To develop the sense of patriotism among the NCC Cadets the NCC Unit of the college conducted rally on the eve of Indian Army Day. Lt. S. Pavani, ANO of the college led the rally. A. Kiran Kumar, Lecturer in Library Sciences also participated in the rally.

Inspite of Sankranthi Vacation the cadets attended 18 cadets attended the rally. The rally conducted from college to the Dharmavaram railway station,

Every year on January 15, Indian Army Day is observed to honour the bravery and selfless service of Indian Army soldiers. In 2026, India celebrates the 78th Indian Army Day. To increase civilian participation, the event is being hosted for the first time in a public space outside of a cantonment, with the main parade taking place in Jaipur, Rajasthan.

In accordance with Article 53 of the Constitution, the President of India is the Indian Army's Supreme Commander. It honours General Sir Francis Roy Bucher, the final British Commander-in-Chief of the Indian Army, who was succeeded by Field Marshal K.M. Cariappa, a Lieutenant General at the time, as the first Indian Commander-in-Chief. • As part of the force's long-term modernization plan, it is formally announced by the Chief of the Army Staff (COAS).

***The "Year of Networking and Data Centricity" is the theme for 2026.***

# GOLDEN GURU'S PROGRAMME

## 24 Jan, 2026



## GOLDEN GURUS PROGRAMME



# NATIONAL VOTER'S DAY

## 25 Jan, 2026

The Department of Political Science, K.H. Government Degree College, Dharmavaram, conducted National Voters' Day on 25 January 2026 with the objective of creating awareness about the importance of voting and democratic participation among students and staff.The programme was organized Dr. B. Gopal Naik, Incharge of the Department of Political Science. The event was graced by Dr. K. Prabhakar Reddy, Principal of the college, as the Chief Guest. Dr. K. Prabhakar Reddy emphasized that voting is not only a constitutional right but also a fundamental responsibility of every citizen. He urged students to become informed, ethical, and active voters who contribute positively to the democratic process. He also stressed the need for youth participation in elections to ensure transparent and accountable governance.

Dr. B. Gopal Naik, in his presidential remarks, explained the historical background of National Voters' Day and underlined the importance of political awareness, electoral literacy, and civic responsibility. He encouraged students to register as voters and actively participate in democratic activities. The programme witnessed the active participation of teaching and non-teaching staff members including Dr. S. Chittemma, Dr. S. Shamiulla, A. Kiran Kumar, S. Pavani, and M. Bhuvaneswary, along with students.

In total, 67 members participated in the programme. The event concluded with voter pledge and vote of thanks, leaving the participants inspired to uphold democratic values and exercise their right to vote responsibly.







All the staff and students also took pledge that they would use the vote as a responsible citizen of India and take part in the progress of the country.

# REPUBLIC DAY CELEBRATION

## 26 Jan, 2026

The 77th Republic Day of India was observed on Monday, January 26, 2026. The objective of the program is to pay tributes to the Constitution of India and show collective appreciation to the India's heritage and Independence.

The 2026 Republic Day celebration's theme, "Vande Mataram" and the "Aatmanirbhar Bharat" campaign, reflects a sense of patriotism and emphasises independence. Millions of Indians watch the Republic Day Parade, which is held annually on Kartavya Path next to India Gate in New Delhi, to honour the day. It displays the striking military formations and colourful cultural tableaus while also honouring the country's sovereignty, democratic principles, and advancement.
Several prominent visitors from a significant international bloc were hosted by India: The European Commission's president is Ursula von der Leyen. The European Council's president is Antonio Costa.

The government declared a number of distinguished military and civilian awards:
• Padma prizes: Five Padma Vibhushans, thirteen Padma Bhushans, and eleventy-three Padma Shri were among the 131 prizes that were declared.
• Gallantry Medals: The Ashok and Kirti Chakras were among the 70 men who received gallantry medals.
• Service Medals: 982 members of the fire and police departments were awarded medals for their outstanding and deserving work.





Dr. K. Prabhakar Reddy, Principal of the college addressed the gathering. A total of 22 NCC Cadets participated in the celebration and 21 students of the college assembled in the ground. SGT T. Pothi Reddy invited the principal for flag hoisting accompanied by Lt. S. Pavani, ANO followed by national song and national anthem. The students and staff were distributed sweets on the occasion.

# NSS ACTIVITIES

**Clean & Green Programme 3rd January, 2025**






## Swarnandra Swachhandra Programme 24-01-2026









## STUDENT ACHIEVEMENTS

## ALL INDIA INTER – UNIVERSITY BALL BADMINTON




**D. Lokesh III B. Com.,** got selected as one the team member among 10 students representing S K University, Ananthapur from 14 to 17 January 2026 held at Bharathi Dasan University Chennai, Tamil Nadu.

# Upcoming Events

## FEBRUARY 2026

| S.No | Date | Name of the Activity | Department |
|---|---|---|---|
| 1 | **02-02-2026 to 07-02--2026** | College Campaigning | IQAC |
| 2 | **13-02-2026** | Sarojini Naidu's Birth Anniversary | WEC |
| 3 | **20-02-2026** | Swarnaandhra Swatchchandhra | NSS |
| 4 | **21-02-2026** | International Mother Language Day | TELUGU |
| 5 | **28-02-2026** | National Science Day | PHYSICS |

# NEWS PAPER CLIPPINGS

## విశాలాంధ్ర

### బాల్ బాడ్మింటన్, హాకీ పోటీలకు ఎంపిక



**విశాలాంధ్ర–ధర్మవరం;** ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్, అలాగే సౌత్ జోన్ హాకీ పోటీలకు పట్టణంలోని కేహెచ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్ తెలిపారు. ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్ ,సౌత్ జోన్ హాకీ పోటీలకు ధర్మవరం పట్టణంలోని కే.హెచ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన డి. లోకేష్( బి.కాం తృతీయ) బాల్ బాడ్మింటన్, ఏ. బాల ఓబిలేసు (బి.ఏ ద్వితీయ), బి.విశ్వనాథ్ ( బి.కాం తృతియ), వై. పవన్ కుమార్ (బి.కాం ప్రథమ), జి.ఆనంద్(బి.కాం ప్రథమ) ఎంపికైనట్లు వారు తెలిపారు. కళాశాలలో చదువుతున్న వీరు డిసెంబర్ నెల 23 తేదీన ఎస్కే యూనివర్సిటీ నిర్వహించిన సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన ఈ విద్యార్థులు చెన్నైలోని భారతి దాసన్ సత్యబామా యూనివర్సిటీ లో ఈ నెల(జనవరి) 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్, సౌత్ జోన్ హాకీ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులను డి.లోకేష్, ఏ బాల ఓబిలేసుబి. విశ్వనాథ్, వై.పవన్ కుమార్ జి.ఆనంద్‌లను కళాశాల ప్రిన్సిపల్ డా.కే.ప్రభాకర్ రెడ్డి, కుమార్, ఫిజికల్ డైరెక్టర్ బి.ఆనంద్, డా.బి గోపాల్ నాయక్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

14/01/2026 | Anantapur | Page : 2
Source : https://epaper.visalaandhra.com/

## ఈనాడు

epaper.eenadu.net

### హాకీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



లోకేశ్ బాల ఓబిలేసు విశ్వనాథ్ పవన్‌కుమార్



ఆనంద్

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అఖిలభారత బాల్ బ్యాడ్మింటన్, సౌత్‌జోన్ హాకీ పోటీలకు అర్హత సాధించారని ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, పీడీ ఆనంద్ తెలిపారు. మంగళవారం వారు ఇక్కడ మాట్లాడుతూ గత నెల 23న ఎస్కేయూలో బాల్ బ్యాడ్మింటన్, హాకీ పోటీల ఎంపిక పోటీలు జరిగాయన్నారు. బీకాం తృతీయ ఏడాది విద్యార్థి లోకేష్ అఖిల భారత బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపియ్యాడన్నారు. 14న చెన్నైలోని భారతిదాసన్ విశ్వవిద్యాలయంలో జరిగే పోటీల్లో ఎస్కేయూ తరఫున ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ హాకీ పోటీల్లో తలపడనున్న ఎస్కేయూ జట్టులో కళాశాల విద్యార్థులు బాల ఓబిలేసు(బీఏ తృతీయ), పవన్‌కుమార్, విశ్వనాథ్ (బీకాం తృతీయ), ఆనంద్(బీకాం ప్రథమ) చోటు దక్కించుకున్నట్లు వివరించారు.

Date : 14/01/2026 EditionName : ANDHRA PRADESH( SRI SATYASAI )
PageNo : 02

## సాక్షి

### బాడ్మింటన్, హాకీ పోటీలకు ఎంపిక



బాల్ బాడ్మింటన్, హాకీ పోటీలకు వెళ్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**ధర్మవరం అర్బన్:** ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్, సౌత్ జోన్ హాకీ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వెళ్లనున్నారని ఆ కళాశాల పీడీ ఆనంద్ తెలిపారు. పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, పీడీ ఆనంద్ అభినందించారు. డిగ్రీ కళాశాల విద్యార్థి లోకేష్ బాడ్మింటన్‌కు, బాల ఓబిలేసు, విశ్వనాథ్, పవన్‌కుమార్, ఆనంద్‌లు సౌత్ జోన్ హాకీ పోటీలకు వెళ్లనున్నారని పేర్కొన్నారు. 14 నుంచి చెన్నైలో ప్రారంభమయ్యే ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్, సౌత్ జోన్ హాకీ పోటీలకు ఎస్‌కే యూనివర్సిటీ జట్ల తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

14/01/2026 | Dharmavaram | Page : 3
Source : https://epaper.sakshi.com/

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి

ధర్మవరం జనవరి 3 మనంన్యూస్ : ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిను రాజకీయ శాస్త్ర విభాగం,ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా. కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ,అధ్యాపకులు గోపాల్ నాయక్ మట్లాడుతు.సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు , సామాజిక సంస్కర్త, భర్త మహాత్మాజ్యోతిరావు పూలేతో కలిసి బాలికల విద్యకు, మహిళల హక్కుల కోసం కృషి చేసి, కుల వ్యవస్థను వ్యతిరేకించారు అని తెలిపారు. స్త్రీ-పురుష సమానత్వం కోసం పోరాడారు, విద్యను విముక్తి సాధనంగా మార్చి, సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు అని తెలిపారు.. మహిళా అభ్యున్నతి కోసం వారి జీవితాన్నీ త్యాగం చేసారు అని తెలిపారు. సామాజిక సంస్కరణలలో సతీ సహగమనం, శిరోముండనం, బాల్య వివాహాల వంటి దురాచారాలను వ్యతిరేకించారు అని తెలిపారు.భర్తతో కలిసి 1873లో స్థాపించిన 'సత్యశోధక్ సమాజ్' ద్వారా సామాజిక సమానత్వం కోసం, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ. కిరణ్‌కుమార్,ఎస్.పావని,ఎం.భువనేశ్వరి, టి.సరస్వతి, బి.ఆనంద్, జి.మీనా, జి. ధనుంజయ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ,ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనం https://www.manamepaper.com/clip/185244
Ananthapuram (4-1-2026)

విశాలాంధ్ర

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**విశాలాంధ్ర-ధర్మవరం:** ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిను రాజకీయ శాస్త్ర విభాగం,ఎస్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా. కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ,అధ్యాపకులు గోపాల్ నాయక్ మట్లాడుతు.సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు , సామాజిక సంస్కర్త, భర్త మహాత్మాజ్యోతిరావు పూలేతో కలిసి బాలికల విద్యకు, మహిళల హక్కుల కోసం కృషి చేసి, కుల వ్యవస్థను వ్యతిరేకించారు అని తెలిపారు. స్త్రీ-పురుష సమానత్వం కోసం పోరాడారు, విద్యను విముక్తి సాధనంగా మార్చి, సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు అని తెలిపారు. మహిళా అభ్యున్నతి కోసం వారి జీవితాన్నీ త్యాగం చేసారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.కిరణ్ కుమార్, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, టి.సరస్వతి, బి.ఆనంద్, జి.మీనా, జి.ధనుంజయ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ,ఎస్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రిషి విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు :** పట్టణంలోని రిషి విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రిషి విద్యాలయ విద్యార్థుల ప్రసంగాలు, గెటప్ ఆకట్టుకున్నాయి. ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితం, మహిళా విద్య కోసం ఆమె చేసిన పోరాటం, సమాజ సంస్కరణలపై ఆత్మవిశ్వాసంతో ప్రసంగాలు చేశారు. కొంతమంది సావిత్రిబాయి పూలే గెటప్‌లో వేదికపైకి వచ్చి, ఆమె జీవిత ఘట్టాలను ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల వేషధారణ, సంభాషణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ "సావిత్రిబాయి పూలే ఆదర్శాలు ప్రతి విద్యార్థి జీవితానికి మార్గదర్శకంగా నిలవాలి. ముఖ్యంగా బాలికలు విద్యలో ముందుకు రావడానికి ఆమె స్ఫూర్తి ఎంతో అవసరం" అని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి గారు సావిత్రి బాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకుని ఆడపిల్లలు సామాజిక అవగాహన, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల డీన్ భాస్కర్ , సిఏఓ. రవీంద్ర ఏవో రంగా రెడ్డి మహిళ ఉపాధ్యాయులకు శుభా కాంక్షలు తెలిపారు.

Date: 04/01/2026, Edition: 100(Anantapur), Page: 3
Source : https://epaper.visalaandhra.com/

జనవరి 04, 2026 పబ్లిక్ టుడే

## కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




**ధర్మవరం, పబ్లిక్ టుడే:** ధర్మవరం పట్టణంలోని స్థానిక కే. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ను రాజకీయ శాస్త్ర విభాగం, ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా. కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. డాక్టర్ కె.ప్రభాకర్ రెడ్డి మట్లాడుతు సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త, భర్త మహాత్మాజ్యోతిరావు పూలేతో కలిసి బాలికల విద్యకు, మహిళల హక్కుల కోసం కృషి చేసి, కుల వ్యవస్థను వ్యతిరేకించారు, స్త్రీ–పురుష సమానత్వం కోసం పోరాడారు, విద్యను విముక్తి సాధనంగా మార్చి, సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. మహిళా అభ్యున్నతి కోసం వారి జీవితాన్నీ త్యాగం చేసారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. చిట్టెమ్మ మట్లాడుతు సావిత్రి భాయ్ పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలి గాను, 1848 లో పూణేలో బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించారు. మహిళల విద్యాభివృద్ధికై తన జీవితాన్ని అంకితం చేసి, ఎన్నో పాఠశాలలు స్థాపించారు. సామాజిక సంస్కరణలలో సతీ సహగమనం, శిరోముండనం, బాల్య వివాహాల వంటి దురాచారాలను వ్యతిరేకించారు. భర్తతో కలిసి 1873 లో స్థాపించిన 'సత్యశోధక్ సమాజ్' ద్వారా సామాజిక సమానత్వం కోసం, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారు. ఆమె ఒక గొప్ప కవయిత్రి కూడా, ఆమె రచనలు మహిళల సాధికారత, విద్య ప్రాముఖ్యతను తేలిపారు. డాక్టర్ బి. గోపాల్ నాయక్ మాట్లాడుతు సావిత్రిబాయి పూలే విద్యా విప్లవంగా – విద్య ద్వారా సమాజంలో విముక్తి, చైతన్యం తీసుకురావచ్చని నిరుపించి, నేటికీ మహిళలకు స్ఫూర్తిగా నిలిచారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ. కిరణ్ కుమార్, డాక్టర్ ఎస్. చిట్టెమ్మ, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, టి.సరస్వతి, బి.ఆనంద్, జి.మీనా, జి.ధనుంజయ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# డా.బి.ఆర్.అంబేద్కర్ మహాపరినిర్వాన్ దివస్




**ధర్మవరం, పబ్లిక్ టుడే:** ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి. గోపాల్ నాయక్ అద్వర్యంలో విద్యార్థుల నడుమ డా.బి.ఆర్. అంబేద్కర్ "మహాపరినిర్వాన్ దివాస్ 2025" ను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. డా. కె. ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనదేశానికి రెండో ప్రపంచ యుద్ధం తర్వాత స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగాన్ని రూపొందించు కున్నాము. ప్రపంచంలో ఎ రాజ్యాంగానికి లేని పేరు ఈనాటికి భారతరాజ్యంగానికి వున్నదని, ప్రపంచ మేధావులు తెలియచేస్తున్నారని, ఈ ఘనత మన భారత రత్న డా.భీమ్ రావు అంబేద్కర్ గారిదని, రాజ్యంగ నిర్మాణంలో తన ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా వ్రాసారని, భారత రాజ్యాంగం కేవలం చట్టపరమైన పుస్తకపత్రం కాదని, ప్రతి పౌరుడికి న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాన్ని నిర్ధారించే మార్గదర్శక శక్తి. రాజ్యాంగంలో మొదటి ప్రకరణ పౌరసత్వం తో మొదలుకొని ప్రతీది.. విశేషణాత్మకంగాను, వివరణాత్మకం గాను వుందని, అందుకే డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రపంచమేధావిగాను, రాజ్యాంగ నిర్మాతగా పెర్కొంటారని తెలియచేసారు. డా%శ్రీశ్రీ% బి. గోపాల్ నాయక్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమసమాజ స్థాపకుడు, మనదేశంకోసమే పుట్టిన మహాజ్ఞానశాలి, దేశంకోసం, ప్రజలకోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహానీయుడు. అందుకే అంబేద్కర్ ను మించిన దేశభక్తుడు లేడని ఎంతోమంది మేధావులు చెబుతారని అంబేద్కర్ అంటే ఒక మార్గమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డా.ఎస్.చిట్టెమ్మ, ఎ. కిరణ్ కుమార్, డా.బి.త్రివేణి, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, టి.సరస్వతి, బి.ఆనంద్, జి. ధనుంజయ,అధ్యాప, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

ఈనాడు
epaper.eenadu.net

# సేవాపథంలో యువకిరణాలు

## స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు..

**కదిరి, ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత సేవా మార్గంలో పయనిస్తూ పదుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నరేంద్రుడి సూక్తుల్లోని సారాంశాన్ని గ్రహించి తమవంతుగా సమాజానికి మంచి చేస్తూ నవభారత్ నిర్మాణం దిశగా కదులుతున్నారు. కుల మతాలకతీతంగా కదిరి, ధర్మవరం నియోజకవర్గాల్లో యువకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఉక్కు సంకల్పంతో ఎదుగుతున్న యువత గురించి వాటి మాటల్లోనే తెలుసుకుందాం రండి.

### పేదలకు కాస్తంత అండగా..

నా పేరు **నిసార్ యాసిన్‌ఖాన్.** మాది కదిరి. అమ్మానాన్నలు ఉపాధ్యాయులు. వారి ప్రోత్సాహం, యువతకు ఆదర్శమైన వివేకానందుడి స్ఫూర్తితో సమాజంలోని పేదలకు చేతనైన సాయం చేస్తున్నా. గతంలో స్వచ్ఛంద సంస్థ పేరుతో సేవా కార్యక్రమాలు చేసేవారం. ప్రస్తుతం సిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మైనార్టీ పిల్లలకు ఉచిత ఖత్నాలు చేయించడంతో పాటు మూడేళ్లుగా పేద యువతకు ఉచిత వివాహాలు చేయిస్తున్నాం. మురికివాడలు, సంక్షేమ వసతిగృహాల్లో ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఇటీవల రూ. లక్ష వెచ్చించి పదో తరగతి విద్యార్థులు చక్కగా పరీక్షలు రాయడానికి ప్రత్యేకంగా రూపొందిన స్టడీ మెటీరియల్ అందజేశాం. కదిరి పురపాలిక ఉన్నత పాఠశాలలో టీచర్ల కొరత కారణంగా పార్ట్ టైమ్ బోధనకు నెలకు రూ. 15వేలు వేతనం ఇస్తున్నాం. ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలిస్తే దేశం సంపన్నంగా మారుతుంది.



తాత్కాలిక ఉపాధ్యాయుడి వేతనానికి చెక్కు అందిస్తున్న నిసార్ యాసిన్‌ఖాన్

### పదుగురికి ఉపయోగపడాలి



నా పేరు **నీరజ.** ధర్మవరం పట్టణంలో ఉంటున్నా. డిగ్రీ చదువుతున్నా. స్వామి వివేకానంద తన ప్రసంగంలో సమాజానికి ఉపయోగపడేలా యువత రూపొందాలన్నారు. ఆ సూక్తి నన్ను బాగా ఆకర్షించింది. ఆయన స్ఫూర్తితో వ్యాస రచన, వక్తృత్వంలో రాణిస్తున్నా. గతేడాది జరిగిన సత్యసాయి జయంత్యుత్సవంలో భాగంగా ఈ రెండు అంశాలపై జరిగిన పోటీల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు పొందా. తెలుగు భాషలో ఈ గుర్తింపు రావడం అదృష్టంగా భావిస్తా. చదువులో బాగా రాణించి మంచి ఉద్యోగం తెచ్చుకొని పదిమందికి సేవ చేయాలన్నదే నా లక్ష్యం. యువత గుంపుగా చేరి పిచ్చాపాటి మాట్లాడుకుంటూ సమయం వృథా చేయకుండా దేశానికి ఉపయోగపడేలా తయారుకావాలి. ఆ దిశగా ముందుకు సాగుతున్నా.

### తలసీమియా బాధితులకు రక్తదానం

మాది ధర్మవరం పట్టణం. నా పేరు **అఫ్సర్.** తోటి మనిషికి సాయపడాలనే తపనతో సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. దీనికి స్వామి వివేకానందుడు స్ఫూర్తి ఇచ్చారు. నేను 'మనం' ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నా. 2019 నుంచి తలసీమియా బాధితులు, గర్భిణులు, ప్రమాద బాధితులకు రక్తదానం చేస్తున్నాం. మనం ట్రస్టులో 250మంది యువ సభ్యులు ఉన్నారు. జిల్లాలో ఎక్కడ తలసీమియా వ్యాధి గ్రస్తులకు రక్తం అవసరమైనా వెళ్లి అందిస్తాం. ఇప్పటి వరకు 210 మందికి రక్తదానం చేశాం. మరోవైపు రోజూ అనాథలకు దాతల సాయంతో ఆహారం అందజేస్తున్నాం. పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నాం.



పేదలకు దుస్తులు అందజేసిన అఫ్సర్

Date : 12/01/2026 EditionName : ANDHRA PRADESH( SRI SATYASAI ) PageNo :

విశాలాంధ్ర

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**విశాలాంధ్ర–ధర్మవరం** ; పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ తిపేంద్రనాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ధర్మవరంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ శిబిరంలో 72 మంది రక్తదానం చేశారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ జీవసేవనే శివ సేవ గా భావించి సాటి మనిషి హృదయంలో సంతోషాన్ని ఆనందాన్ని నింపగల్గిన మానవుని జన్మ ధన్యమని, స్వామి వివేకానందుని స్ఫూర్తితో ధర్మవరం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. శక్తి మైత్రి మహిళా సంఘం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కలశాల విద్యార్థులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఆర్ఎంఓ హరి, శ్రీనివాసులు, డాక్టర్ వైష్ణవి, జిల్లా కుష్టు వ్యాధి ఎయిడ్స్ నియంత్రణ అధికారిణి డాక్టర్ అనుపమ, జెమ్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ వెంకటరత్నం, మురళి క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ రమణ పాల్గొన్నారు.

13/01/2026 | Anantapur | Page : 2
Source : https://epaper.visalaandhra.com/

పబ్లిక్ టుడే

# స్వయం ఉపాధి కల్పన దిశగా విద్యార్థులు




ధర్మవరం, పబ్లిక్ టుడే: ధర్మవరం పట్టణం లోని కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కళాశాల స్థాయి నుండే స్వయం ఉపాధి దిశగా విద్యార్థులను తీర్చిదిద్దే ఉద్దేశంతో కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ (సి. సి. ఇ.), రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సంయుక్తంగా ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ప్రోగ్రామ్ ప్రతి కళాశాలలోప్రారంభించడం జరిగింది. ఈ నేపథ్యంలో భాగంగా స్థానిక కే హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసుకున్న కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఇది వాణిజ్య శాస్త్ర విభాగం పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. వాణిజ్య శాస్త్ర ఉపన్యాసకులు యం.పుషావతిని పర్యవేక్షకులుగా నియమించారు.

ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా అవసరాలు గుర్తించి విద్యార్థులు కేవలం ఉద్యోగ స్థాయి కే పరిమితం కాకుడదని నూతన ఆలోచనా దృక్పథం తో ఉపాధి సృష్టి లో భాగంగా యువత విద్యార్థి దశ నుండే స్థానిక వనరులను సద్వినియోగం చేసుకొని వ్యవస్థాపకులుగా స్థిరపడి ఎదగాలనే సదుద్దేశంతో సి.సి.ఇ. ఈ కార్యక్రమాన్నీ ప్రారంభించిందని పేర్కొన్నారు. దీనికి విద్యార్థులలో వ్యవస్థాపక దృష్టి చాలా ముఖ్యం. ఈ బూస్ట్ క్యాంప్ నిమిత్తం రెండు సర్టిఫికెట్ కోర్సులకు రిజిస్ట్రేషన్ చేసుకోవలసి వుంటుంది. సర్టిఫికెట్ కోర్సులలో ప్రతిభ చూపిన విద్యార్థులను రాష్ట్ర వ్యాప్తంగా 60మందిని ఎన్నికచేసి మంగళగిరి వ్యవస్థాపన ఇంక్యుబెషన్ సెంటర్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ నైపుణ్యాభివృద్ధితో డిసెంబర్ 2026 లోపు మన రాష్ట్రంలో 100 స్టార్టప్స్ ఏర్పాటు చేసేందుకు సీ.సీ.ఇ నిశ్చయించుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా ఎస్.చిట్టెమ్మ, డా.ఎస్. షమీఉల్లా, డా.బి.గోపాల్ నాయక్, ఎ.కిరణ్ కుమార్, ఎస్ పావని, యం.భువనేశ్వరి, యం.పుష్పావతి, యం.సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ, బి.అనంద్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

విశాలాంధ్ర

# స్వయం ఉపాధి కల్పన దిశగా విద్యార్థులు



**విశాలాంధ్ర–ధర్మవరం;** స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.కళాశాల స్థాయి నుండే స్వయం ఉపాధి దిశగా విద్యార్థులను తీర్చిదిద్దే ఉద్దేశంతో కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ (సి.సి.ఇ.) రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సంయుక్తంగా ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ప్రోగ్రామ్ ప్రతి కళాశాలలోప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ఇది వాణిజ్య శాస్త్ర విభాగం పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది అని తెలిపారు. వాణిజ్య శాస్త్ర ఉపన్యాసకులు యం.పుషావతిని పర్యవేక్షకులుగా నియమించామన్నారు. ఉపాధి సృష్టిలో భాగంగా యువత విద్యార్థి దశ నుండే స్థానిక వనరులను సద్వినియోగం చేసుకొని వ్యవస్థాపకులుగా స్థిరపడి ఎదగాలనే సదుద్దేశంతో సి.సి.ఇ. ఈ కార్యక్రమాన్నీ నిర్వహించామన్నారు. ఈ బూస్ట్ క్యాంప్ నిమిత్తం రెండు సర్టిఫికెట్ కోర్సులకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. సర్టిఫికెట్ కోర్సులలో ప్రతిభ చూపిన విద్యార్థులను రాష్ట్ర వ్యాప్తంగా 60మందిని ఎన్నికచేసి మంగళగిరి వ్యవస్థాపన ఇంక్యుబెషన్ సెంటర్లో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ఈ నైపుణ్యాభివృద్ధితో డిసెంబర్ 2026 లోపు మన రాష్ట్రంలో 100 స్టాటప్స్ ఏర్పాటు చేసేందుకు సీ.సీ.ఇ నిశ్చయించుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాఎస్.చిట్టెమ్మ, డా.డా.ఎస్. షమీఉల్లా, డా బి.గోపాల్ నాయక్. ఎ.కిరణ్‌కుమార్, ఎస్.పావని, యం.భువనేశ్వరి యం. పుష్పావతి, యం.సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ పాల్గొన్నారు.

24/01/2026 | Anantapur | Page : 2
Source : https://epaper.visalaandhra.com/

ఈనాడు
epaper.eenadu.net

# స్వయం ఉపాధి కల్పనకు అవకాశం

**ధర్మవరం పట్టణం:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమిషనర్ ఆఫ్ కాలేజియేట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పిస్తోందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

Date : 24/01/2026 EditionName : ANDHRA PRADESH ( SRI SATYASAI ) PageNo :

విశాలాంధ్ర

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**విశాలాంధ్ర-ధర్మవరం** ; పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ తిపేంద్రనాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ధర్మవరంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ శిబిరంలో 72 మంది రక్తదానం చేశారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ జీవసేవనే శివ సేవ గా భావించి సాటి మనిషి హృదయంలో సంతోషాన్ని ఆనందాన్ని నింపగల్గిన మానవుని జన్మ ధన్యమని, స్వామి వివేకానందుని స్ఫూర్తితో ధర్మవరం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. శక్తి మైత్రి మహిళా సంఘం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కలశాల విద్యార్థులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఆర్ఎంఓ హరి, శ్రీనివాసులు, డాక్టర్ వైష్ణవి, జిల్లా కుష్టు వ్యాధి ఎయిడ్స్ నియంత్రణ అధికారిణి డాక్టర్ అనుపమ, జెమ్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ వెంకటరత్నం, మురళి క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ రమణ పాల్గొన్నారు.

13/01/2026 | Anantapur | Page : 2
Source : https://epaper.visalaandhra.com/

సాక్షి

## ఓటర్ల చేతుల్లోనే దేశ భవిష్యత్తు



ఓటర్ల ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

ధర్మవరం అర్బన్: ఓటర్ల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ, అధ్యాపకులు గోపాల్‌నాయక్, కిరణ్‌కుమార్, పావని, భువనేశ్వరి, హైమావతి, సరస్వతి, మీనా, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

25/01/2026 | Dharmavaram | Page : 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## ఓటు హక్కుపై అవగాహన అవసరం

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ప్రతి ఒక్కరూ దాని విలువపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఆయన పాల్గొని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

**బుక్కపట్నం, న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ నరసింహులు, ఎంఈఓ గోపాల్ నాయక్ కోరారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఓటు విలువ, భారత ప్రజాస్వామ్యం, మన ఎన్నికలు అనే అంశాలపై వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం పోటీలు జరిపారు. ప్రతిభ కనబరిచిన పిల్లలకు ఎన్నికల సంఘం ధ్రువపత్రాలు అందజేశారు.



విద్యార్థులు, అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి

Date : 25/01/2026 EditionName : ANDHRA PRADESH( SRI SATYASAI ) PageNo :

## కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

**ధర్మవరం, పబ్లిక్ టుడే:** ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా.కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమం జరిగింది. డా.కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు ఈ నెల నాల్గవ శనివారం స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా "జీరో గ్యాప్ శానిటేషన్. సార్వత్రిక, సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు స్థిరమైన పారిశుధ్యాన్ని నిర్ధారించడం, బహిరంగ మలవిసర్జన, మూత్ర విసర్జనను తొలగించడం. మాన్యువల్ స్కావెంజింగ్, యాంత్రిక పారిశుధ్య పద్ధతులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ఉద్దేసమని, మన చుట్టుపక్కల వాతావరణాన్ని పరిరక్షిస్తు, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అనంతారం కళాశాల పరిసరలలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, టాయిలెట్, వాటర్ ట్యాప్ల దగ్గర ఉన్న ప్లాస్టిక్ మరియు వ్యర్థపదార్థాలను తొలగించి, పరిశుభ్రంగా చేసి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డా.ఎస్. చిట్టెమ్మ, ఎ.కిరణ్ కుమార్,డాక్టర్ ఎస్.షమీవుల్లా, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, ఎం.పుష్పవతి, ఎం.సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ధర్మవరం, పబ్లిక్ టుడే :** ధర్మవరం పట్టణంలోని స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. డాక్టర్ కే. ప్రభాకర్ రెడ్డి రాజ్యాంగం గురించి వాటి విలువలను గురించి భారతదేశ రాజ్యంగ పరిషత్, రాజ్యంగ మూసాయిదా కమిటీ చైర్మన్ డా.బి.ఆర్.అంబేద్కర్, డా.బాబు రాజేంద్ర ప్రసాద్, సభ్యుల ముందుచూపు ఆలోచనలే, భారత రాజ్యాంగం. దేశానికి త్యాగం చేసినవాళ్లను స్మరించుకోవడం మరి వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని, దేశసేవచేయాలని విద్యార్థులకు తెలియజేస్తూ, గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో క్రీడల్లో వివిధ రంగాలలో రాణించినటువంటి విద్యార్థి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డా. ఎస్.చిట్టెమ్మ, ఎ.కిరణ్ కుమార్, ఎస్.షామివుల్లా, డా.బి.గోపాల్ నాయక్, ఎస్.పావని, డాక్టర్ ఎస్. షామివుల్లా, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, బి.ఆనంద్,ఎం. పుష్పవతి, ఎం.సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

10:33 AM

# విశాలాంధ్ర



ధర్మవరం; కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి ..

**విశాలాంధ్ర-ధర్మవరం;** ఉద్యోగులు తమ వృత్తిని దైవంగా భావించినప్పుడే నిజమైన సంతృప్తి లభిస్తుందని తాసిల్దార్ సురేష్ బాబు తెలిపారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో జెండాను తాసిల్దార్ ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధుల మార్గంలో పయనించాలని తెలిపారు. ఎంపీడీవో సాయి మనోహర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.





27/01/2026 | Anantapur | Page : 2
Source : https://epaper.visalaandhra.com/

## భారత రాజ్యాంగం, దేశానికి త్యాగం చేసిన వాళ్లను స్మరించుకోవాలి

ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి



**ధర్మవరం జనవరి 26 మనంన్యూస్ :** భారత రాజ్యాంగం, దేశానికి త్యాగం చేసిన వాళ్లను స్మరించుకోవాలి అని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధ్యాపకులు,విద్యార్థులు, బోధనేతర సిబ్బంది నడుమ ఘనంగా నిర్వహిం చుకున్నారు. అనంతరంప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఎగరవేశారు.తదుపరి వారు మాట్లాడుతూదేశ సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. దేశం నాకేమీ ఇచ్చింది అని కాకుండా, దేశానికి తాను ఏమి ఇచ్చాను అన్న ఆలోచనలో ముందుకు వెళ్లాలని తెలిపారు. తదుపరి క్రీడారంగంలో ప్రతిభ ఘనపరిచిన వారికి ప్రశంసా పత్రాలను ఆలపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మనం

https://www.manamepaper.com/clip/197025
Ananthapuram (27-1-2026)

Visit us at : www.khgdcdmm.ac.in

Jkc.dharmavaram@gmail.com